పత్రికాప్రకటన కాకినాడ, 20.12.2018

క్రిస్టమస్, సంక్రాంతి పండుగలను పురస్కరించి జిల్లాలో 16,50,558 తెల్లరేషన్ కార్డు కుటుంబాలకు చందన్న కానుక కిట్‌లను పంపిణీ చేస్తున్నామని జాయింట్ కలెక్టర్ ఎ.మల్లికార్జున తెలిపారు.

గురువారం ఉదయం జాయింట్ కలెక్టర్ ఎ.మల్లికార్జున తమ చాంబరులో మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించి చంద్రన్న క్రిస్టమస్, సంక్రాంతి కానుకల పంపిణీ కార్యక్రమంపై వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల ననుసరించి జిల్లాలో క్రిస్టమస్ పండుగ సందర్భంగా 4,12,639 తెల్ల రేషన్ కార్డు కలిగిన క్రైస్థవ కుటుంబాలకు ఈ నెల 22 నుండి, అలాగే సంక్రాంతి పండుగ పురస్కరించి 12 లక్షల 38 వేల హైందవ కుటుంబాలకు జనవరి 1వ తేదీ నుండి 6 రకాల నిత్యావసర సరుకులతో చంద్రన్న కానుక కిట్‌లను రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేయనున్నామని తెలిపారు. రూ.297-94 విలువైన ఈ కిట్‌లలో కేజీ గోధుమపిండి, అరకేజీ శనగపప్పు, అరకేజి కందిపప్పు, అరకేజి బెల్లం, అరలీటరు పామాయిల్, 100 మి.లీ. నెయ్యి సరుకులను నాన్ ఓవెన్ క్యారీ బ్యాగ్‌లలో గిఫ్ట్ ప్యాక్‌గా అందిస్తున్నామన్నారు. ఉచితంగా పంపిణీ చేసే చంద్రన్న కానుక కిట్‌లలో నాణ్యమైన సరుకులను అందించేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని, ఇప్పటికే కిట్‌లు రేషన్‌షాపులకు పంపడం జరిగిందన్నారు. పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ప్రజాప్రతినిధుల సమక్షంలో పారదర్శంగా నిర్వహిస్తారని, ఎటివంటి అవకతవకలు జరిగినా బాధ్యులపై కఠిన చర్యలు చేపడతామని తెలిపారు. చందన్న కానుక ఉచిత కిట్‌ల పంపిణీ చేసినందుకుగాను రేషన్ షాపు డీలర్లకు ఒక్కొక్క ప్యాక్‌కు 10 రూపాయలు కమీషన్ చెల్లిస్తామన్నారు. కార్డుదారులు వారివారి కార్డు జారీ అయిన రేషన్ షాపులోనే ఈ కిట్‌లు తీసుకోవాలని, పోర్టబులిటీ సదుపాయం చంద్రన్న కానుక పంపిణీకి వర్తించదన్నారు. జిల్లాలోని లబ్దిదార కుటుంబాలు చంద్రన్న కానుక ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకావాలని జాయింట్ కలెక్టర్ కోరారు.

అలాగే జిల్లాలో పెథాయ్ తుఫాను ప్రభావానికి లోనైన 22 తీర మత్యకార గ్రామాల్లోని సుమారు 85 కుటుంబాలకు 50 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, కేజీ పామాయిల్, కేజీ ఉల్లిపాయలు, కేజీ బంగాళాదుంపలు, అరకేజి పంచదార పంపిణీ చేస్తున్నామని, ఈ సరుకుల నిల్వలు ఇప్పటికే ఆయా గ్రామాలకు తరలించి విఆర్ఓల కూడిన బృందాలతో పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు.

జిల్లాలో ధాన్యం కొనుగోలు వివరాలను తెలియజేస్తూ, రైతులకు మద్దతు ధర కల్పనకు మొత్తం 312 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా 278 కేంద్రాలలో కొనుగోళ్లు జరిగాయని తెలిపారు. ఇప్పటి వరకూ సుమారు 60 వేల మంది రైతుల నుండి 923.37 కోట్లు విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేసి 845.33 కోట్లు మొత్తం చెల్లించామని, మరో 78.04 కోట్ల చెల్లింపు జరుగుతోందన్నారు. మార్కెట్‌లో రైతుల ధాన్యానికి ప్రభుత్వం నిర్థేశించిన మద్దతు ధరకు కంటే ఎక్కువ ధర లభిస్తోందని, తద్వారా రైతులు లబ్ది పొందుతున్నారని జాయింట్ కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో డిఎస్ఓ పి.ప్రసాదరావు, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డియం ఇ.ఎన్.జయరాములు, ఎఎస్ఓలు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)